www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | సోమవారం | 14 అక్టోబర్ 2024

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారిగా విలేకరులు కావలెను.
9032793832 , 8848667610

Published from : Hyderabad,Sanagareddy


పేజీలు :05 వేల : 5.00

## పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది..



తుది శ్వాస వరకు

# పీడిత ప్రజల పక్షపాతమే,



### అండజైల్లో పదేళ్లపాటు నిర్బంధించి హింసించినా మొక్కవోని దీక్ష

### నేడు సాయిబాబా భౌతికకాయం ఆస్పత్రికి అప్పగింత

### ఆయన నేత్రాలను ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రికి అందజేశాం.. కుటుంబ సభ్యుల ప్రకటన

**సవాలు ఎదురైనా పోరాటం ఆపలేదు: స్టాలిన్**

**సాయిబాబా కాలమారం బాధాకరం, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు.. మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిపిఎం**

**దేశవ్యాప్తంగా ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, రాజకీయ పార్టీలు**



హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ పౌరహక్కుల ఉద్యమకారుడు జీఎస్ సాయిబాబా (54) శనివారం రాత్రి హైదరాబాద్ న్యూస్ లో కన్నుమూసిన విషయం తెలిసింది అయితే ఆయన కోరిక మేరకు భౌతికయాన్ని ఆ సోదరుడికి అప్పగించినట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు.సాయిబాబా నేత్రాలను ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రికి దానం చేసినట్లు తెలిపారు.సాయిబాబా భౌతిక కాయాన్ని హైదరాబాద్ లోని జవహర్ నగర్ తరలించారు. బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలా షులు నివాళులు అర్పించిన అనంతరం ఆయన కోరిక మేరకు భౌతికకాయన్ని ఆస్పత్రికి అందజేస్తా మని కుటుంబ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో 2014లో సాయిబాబాను పోలీసులు అరెస్టు చేశారు. 2017లో ఆయనకు గడ్చిరోలి సెషన్స్ కోర్టు జీవితఖైదు విధిం చడంతో దాదాపు పదేళ్ల పాటు ఆయన జైల్లోనే గడ పాల్సి వచ్చింది. ఈ ఏడాది మార్చి 5న బాంబే హైకోర్టు సాయిబా బాను నిర్దోషిగా ప్రకటించడంతో నాగ్ పూర్ జైలు నుంచి విడుదలయ్యారు. మానవహక్కుల ఉద్యమ కారుడు, రచయిత, విద్యావేత్తగా సాయిబాబా గుర్తింపు పొందారు. ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా మృతిపట్ల మిగతా 2 లో..

# అలయ్ బలయ్ స్ఫూర్తి

# తెలంగాణ ఉద్యమంలో కీలకం

### కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
### రేవంత్, చంద్రబాబు కలిసి పని చేసి ఆంధ్ర తెలంగాణను అగ్రవాగంలో నిలబెట్టాలి: హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ





హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ సంస్కృతి నలు దిశలా వ్యాపించడానికి, మనమంతా ఒక్కటే అనే సందేశం ఇయ్యడానికి 'అలయ్ బలయ్' గొప్ప వేదిక అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రాష్ట్ర సాధన కోసం పొలిటికల్ జేఏసీ ఏర్పాటుకు, సకల జనులు ఉద్యమంలో కార్యోన్ముఖులు కావడానికి కూడా అలయ్ బలయ్ ఒక కారణమని గుర్తుచేశారు. తెలంగాణలో పెద్ద పండుగ దసరా సందర్భంగా రాజకీయాలకు అతీతంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. గత 19 ఏండ్లుగా ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారు. అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను పునరుద్ధరించడానికి వారు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు అతి పెద్ద పండుగ దసరా అంటే పాలపిట్ట, జమ్మి చెట్టు గుర్తుకు వస్తాయి. అలాగే అలయ్ బలయ్ అంటే బండారు దత్తాత్రేయ గారు గుర్తుకొస్తారు. దత్తాత్రేయ వారసురాలిగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న బండారు విజయలక్ష్మి గారికి అభినందనలు. ప్రజా ప్రభుత్వం, పార్టీ పెద్దలంతా అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తెలంగాణ సంప్రదాయాలు కాపాడుకోవడం మన బాధ్యత అని చాటి చెప్పాం. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ , తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో పాటు ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్ , మేఘాలయ గవర్నర్ విజయ్ శంకర్ , రాజస్థాన్ గవర్నర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డే, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## ఆ మరణాలు తెలంగాణ ప్రభుత్వ వైఫల్యమే

## - కేటీఆర్

- సంగారెడ్డి జిల్లాలో కలుషిత నీటి కారణంగా మరణాలు!
- మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలన్న కేటీఆర్
- మిషన్ భగీరథ ప్రాజెక్టును సర్కారు సరిగా నిర్వహించలేకపోతోందని విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావు పేట గ్రామంలో కలుషిత నీరు తాగి ఇద్దరు మరణించినట్టు వార్తలు వచ్చాయి. దీనిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో స్పందించారు. సంజీవన్ రావు పేటలో కలుషిత నీటి సరఫరా వల్ల జరిగిన మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని ధ్వజమెత్తారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, చికిత్స పొందుతున్న వారికి తగిన సాయం అందించాలని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరెక్కడా ఇటువంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. తెలంగాణ అంతటా తాగునీరు సరఫరా చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసిందని కేటీఆర్ వెల్లడించారు. కానీ... కృష్ణా, గోదావరి నదీ జలాలను శుద్ధి చేసి రాష్ట్రమంతా తాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును రేవంత్ సర్కారు సరిగా నిర్వహించలేకపోతోందని విమర్శించారు.

# ఎస్సీ వర్గీకరణపై ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : ఎస్సీ వర్గీకరణ అంశంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో, ఆ పార్టీ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎవరికీ అనుకూలంగా లేదని అన్నారు. వర్గీకరణపై సుప్రీం వెలువరించిన తీర్పులో అనేక అంశాలు ఉన్నాయని, ఆ తీర్పు పట్ల పలు అభ్యంతరాలు కూడా వ్యక్తమయ్యాయని తెలిపారు. మున్ముందు రిజర్వేషన్లకే ముప్పు వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని, మాల సామాజిక వర్గంలో ఉన్న అన్ని సంఘాలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మాలలు అందరూ కలిసి ఉన్నప్పుడే ఏదైనా సాధించే వీలుంటుందని వివేక్ అభిప్రాయపడ్డారు. ఇవాళ ఆదిలాబాద్ లో నిర్వహించిన మాలల ఆత్మీయ సమ్మేళనంలో వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగానే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారు?

## - హరీశ్ రావు



హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : తమ పార్టీకి చెందిన మహేందర్ రెడ్డికి శాసనమండలి చీఫ్ విప్ పదవిని ఎలా ఇచ్చారు? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నారని, నిబంధనలకు విరుద్ధంగా ఆయనకు విప్ పదవిని కట్టబెట్టడమేమిటని నిలదీశారు.రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని చెప్పేందుకు ఇదే ఉదాహరణ అన్నారు. పీఏసీ చైర్మన్ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందని మండిపడ్డారు.మహేందర్ రెడ్డిపై ఇప్పటికే అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. మండలి చీఫ్ విప్‌గా ఆయనను నియమిస్తూ చైర్మన్ ఇచ్చిన బులెటిన్ తమ అనర్హత పిటిషన్‌కు మరింత బలం చేకూర్చిందన్నారు. అనర్హత పిటిషన్‌లో దీనిని సాక్ష్యంగా చేరుస్తామని వెల్లడించారు. ఆగస్ట్ 15న, సెప్టెంబర్ 17న ఎమ్మెల్సీ హోదాలోనే మహేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారన్నారు. మార్చి 15 నుంచి ప్రభుత్వ విప్ అని బులెటిన్ ఇచ్చారని వెల్లడించారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తాము లేఖ రాస్తామని, రాష్ట్ర గవర్నర్‌తో పాటు డీవోపీటీకి కూడా లేఖ రాస్తామన్నారు. గవర్నర్‌ను అధికార పార్టీ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.

# జగిత్యాల కేంద్రంగా రూ.288 కోట్ల ఐటీసీ





హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : జగిత్యాల కేంద్రంగా వస్తు సేవల పన్ను ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటీసీ) అక్రమాల వ్యవహారంపై ఆ శాఖ ఉన్నతాధికారులు ముమ్మర విచారణ జరుపుతున్నారు. ఐటీసీ అవకతవకలపై సుమారు 9 నెలల క్రితం జగిత్యాలలో సోదాలు నిర్వహించి కేసు నమోదు చేసి ఓ జీఎస్టీ ప్రాక్టిషనర్‌ను అదుపులోకి తీసుకున్న ఉన్నతాధికారులు..ఐటీసీ రికవరీపై దృష్టిపెట్టారు. సదరు ప్రాక్టిషనర్ బదలాయించిన ఐటీసీని పొందిన కంపెనీల నుంచి తాజాగా సుమారు రూ.11 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. జగిత్యాల కేంద్రంగా సుమారు రూ.288 కోట్ల ఇన్‌పుట్ టాక్స్ కుంభకోణం జరిపినట్లుగా తాజాగా అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారంపై గతేడాది డిసెంబరు రెండోవారంలో అధికారులు జగిత్యాలలో సోదాలు నిర్వహించారు. జగిత్యాలలో జీఎస్టీ ప్రాక్టిషనర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తిపై అధికారులు కేసు నమోదు చేశారు.దాదాపు 32 బోగస్ కంపెనీలను అతను సృష్టించి అక్రమాలకు పాల్పడ్డట్లుగా అధికారులు గుర్తించారు. కొత్త వ్యాపార సంస్థల ఏర్పాటుకు, వ్యాపార సంస్థల మూసివేతకు పలువురు వ్యాపారులు సదరు ప్రాక్టిషనర్‌ను కలిసేవారు. అలా వచ్చిన వారి నుంచి పాన్ కార్డు, ఆధార్ కార్డులు సేకరించేవాడని అధికారులు గుర్తించారు.

# పుట్టుక నీ బతుది.. చావు నీది..కంతా దేశానిది..

# తుది శ్వాస వరకు పీడిత ప్రజల పక్షపాతమే...



సంతాపం ప్రకటించారు. గారిన వర్గాలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా గళం వినిపించారని, తన స్వేచ్ఛకు, ఆరోగ్యానికి ము ప్పు వాటిల్లినా అవిశ్రాంతంగా పోరాడారని కొనియా డారు. పౌర హక్కులను కాపాడే క్రమంలో సవాళ్లు ఎ దురైనా సాయిబాబా చూపిన ధైర్యసాహసాలు చిర స్థాయిగా నిలుస్తాయని 'ఎక్స్' లో పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులు, సన్ని హితులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హక్కుల ఉద్యమకారుడు ప్రొఫెసర్ జీ. ఎన్. సా యిబాబా అకాల మరణం బాధాకరమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆయన కుటుంబసభ్యులకు, అభిమా నులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేశంలోని ప్రజా ఉద్యమాలకు సాయిబాబా మరణం తీరని లోటన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మృతి పట్ల సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా దేశద్రోహ నేరం మోపి 90శాతం అంగవైకల్యంతో ఉన్న సాయిబాబాను ఉపా చట్టం కింద సుదీర్ఘ కాలంగా జైలులో నిర్బంధించిందని మండిపడ్డారు. అర్బన్ నక్సలైట్గా ముద్రవేసిం దన్నారు. జైలులో వున్న సమయంలో ఎన్నిసా ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా సరైన వైద్య సౌకర్యం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భాజపా ప్రభుత్వ విధానాలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సాయిబా దళిత, గిరిజన, వికలాంగుల హక్కుల నేతగా విద్యావేత్తగా పేరొందారన్నారు. ఆయన మరణ ప్రజా ఉద్యమాలకు తీరని లోటు" అని ఆయన పేర్కొన్నారు.


# మహేందర్ రెడ్డికి మండలిలో చీఫ్ విప్ పదవి



హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ కు చెందిన మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారంటూ మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఇవ్వడం రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుందని మండిపడ్డారు. హరీశ్ రావు వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. శాసనమండలి చీఫ్ విప్ నియామకం రాజ్యాంగబద్ధంగానే జరిగిందని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించిన మీదటే శాసనమండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటారని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హరీశ్ రావు ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలనుకుంటే కుదరదని స్పష్టం చేశారు. హరీశ్ రావు గతంలో శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు, కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిగా బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు... అప్పుడు జరిగిన సంగతులు ఆయనకు గుర్తు లేవా? అప్పుడు రాజ్యాంగ ఉల్లంఘన జరిగినట్టు అనిపించలేదా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇక అరెకపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడాన్ని కూడా మంత్రి శ్రీధర్ బాబు సమర్థించుకున్నారు. నిబంధనలను అనుసరించి, సంప్రదాయం ప్రకారమే విపక్ష సభ్యుడికి పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చామని స్పష్టం చేశారు

# క్షమించండి... మీ అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరుకాలేను


## - సీపీఐ నారాయణ



హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : "క్షమించండి... మీ అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరుకాలేను" అంటూ బండారు దత్తాత్రేయకు సీపీఐ నేత నారాయణ స్పష్టం చేశారు. దత్తాత్రేయ ప్రతి ఏడాది దసరా పండుగ సమయంలో అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఈరోజు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పార్టీలకు అతీతంగా ప్రముఖ నాయకులను అందరినీ ఆయన ఆహ్వానిస్తుంటారు. ఇందులో భాగంగా నారాయణకూ ఎప్పటిలాగే ఆహ్వానం పంపించారు.అయితే తాను హాజరు కాలేనని నారాయణ తేల్చి చెప్పారు. రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా ప్రతి సంవత్సరం తనను అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారని పేర్కొన్నారు. ఇందుకు దత్తాత్రేయకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అయితే ప్రొఫెసర్ సాయిబాబా 90 శాతం వికలాంగుడు అయినప్పటికీ ప్రభుత్వం అతనిని అరెస్ట్ చేసిందని, విచారణలో హక్కుగా ఉన్న బెయిల్ కూడా తిరస్కరించబడిందన్నారు. పదేళ్ల తర్వాత గౌరవ న్యాయస్థానం ఆయనను నిర్దోషిగా విడుదల చేసిందన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా రాజకీయాలను తాను, తన పార్టీ అంగీకరించకపోవచ్చు... కానీ అక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందన్నారు. రాజ్యం అతనిని ఈ ప్రపంచం నుంచి దూరం చేసిందనడంలో సందేహం లేదన్నారు.మీరు పెద్దవారు... కానీ మీరు అదే ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని దత్తాత్రేయను ఉద్దేశించి అన్నారు. అతని మరణానికి ఈ ప్రభుత్వం కారణమైందని ఆరోపిస్తూ, అందుకు నిరసనగా అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరు కావడంలేదని నారాయణ పేర్కన్నారు.

# రేవంత్ రెడ్డిని ఒప్పించి తీసుకొస్తా... కేసీఆర్‌ను తీసుకు రా

## హరీశ్ రావుకు జగ్గారెడ్డి సవాల్



హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : రుణమాఫీపై ఎల్లిగాడు... మల్లిగాడు కాకుండా నేరుగా రేవంత్ రెడ్డి, కేసీఆర్ చర్చకు రావాలని కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి అన్నారు. రుణమాఫీపై చర్చకు సిద్ధమా అని హరీశ్ రావును సవాల్ చేశారు. తాను ముఖ్యమంత్రిని ఒప్పించి తీసుకు వస్తానని, కేసీఆర్‌ను ఒప్పించి హరీశ్ రావు తీసుకు రావాలన్నారు. ఇరువురి మధ్య అక్కడో... ఇక్కడో చర్చకు భయమైతే సిద్దిపేటలో కూడా సిద్ధమన్నారు. దసరా వేడుకల్లో పాల్గొన్న ఆయన సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ... ఓటమి అనేక పాటలు నేర్పిస్తుందని, తాను ఓడినా తన భార్యకు కార్పొరేషన్ పదవి వచ్చిందన్నారు.రేవంత్ రెడ్డి పిలిచి ఆయన కోటాలోనే తన భార్య నిర్మలకు పదవిని ఇచ్చినట్లు వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో తన భార్య నిర్మల ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఉందన్నారు. ఏ పండుగ వచ్చినా తాను సంగారెడ్డిలో ముందుండి కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. జగ్గారెడ్డి బలహీనుడు కాదని... అదిరేటోడు.. బెదిరేటోడు కాదని, ఒక ఫైటర్ అన్నారు. 1995లో ఓ సమయంలో రిగ్గింగ్ చేశానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వేలాదిమందితో పోలీస్ స్టేషన్‌ను ముట్టడించానన్నారు. ఎంత తోపులమైనా సరే కాటికి వెళ్లక తప్పదన్నారు.రుణమాఫీకి సంబంధించి తాము పబ్లిసిటీ దగ్గర ఫెయిల్ అయ్యామన్నారు. బీఆర్ఎస్ మాత్రం పబ్లిసిటీ దగ్గర పాస్ అయిందని వ్యాఖ్యానించారు. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని తాము చెబుతూనే ఉన్నామని, కానీ హరీశ్ రావు మాత్రం అసత్య ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. ఆర్థిక శాఖను కేసీఆర్ దివాళా పరిస్థితికి తెచ్చారని ఆరోపించారు. తొమ్మిదిన్నర బీఆర్ఎస్ పాలనలో రుణమాఫీ చేయలేకపోయారని విమర్శించారు. రుణమాఫీ జరగని రైతుల వివరాలను తీసుకురావాలంటూ అధికారులను సీఎం ఆదేశించినట్లు జగ్గారెడ్డి చెప్పారు.




# రోడ్డుపైనే సంచరిస్తున్న ఆవులు ప్రమాదాల బారిన వాహనదారులు

**ప్రమాదం జరిగిన పట్టింపు లేదా? పశువుల యజమానుల నిర్లక్ష్యంతో రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి. అయి నా పశువుల యాజమానులకు పట్టింపు లేకుండా పోయింది.**




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : పశువుల యజమానుల నిర్లక్ష్యంతో రోడ్లపై ప్రమాదాలు జరగుతున్నాయి. అయినా పశువుల యాజమానులకు పట్టింపు లేకుండా పోయింది. ఆవుల యజమానులు ప్రతి రోజూ పాలను పితికిన అనంతరం వాటిని రోడ్లపైకి వదులుతున్నారు. దీంతో అవి రోడ్లపైపోట్లాడడం,పడుకోవడంతో వాహనదారులు, ప్రజలు ప్రదాదాల బారిన పడతున్నారు.ప్రధాన రోడ్లపై ఆవులు పడుకోవడంతో వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఆవులు సదాశివపేట్ మున్సిపల్ పరిధిలోని సదాశివపేట ప్రధాన రహదారిలో రాత్రి పగలు అనే తేడా లేకుండా రోడ్లపై వాహనాలకు అడంగా తిరుగుతున్నాయి. ఈ ఆవుల వల్ల ఎంతోమంది వాన దారులు రోడ్ల పైన యాక్సిడెంట్లు అయ్యాయి యజమానులు వాటిని ఇష్టానుసారంగా వదిలివేయడంలో అవి కాస్తా అక్కడక్కడ గడ్డి తిని రోడ్ల మధ్య లో పడుకుంటున్నాయి. ఆవులు రోడ్డపై సంచరించకుం డా అధికారులు చర్యలు తీసుకొని ప్రమాదాలు జరుగకుండా చూడాలని, ఆవుల యజమానికి సమాచారం అందించి వారు స్పందించకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

---

# వైభవంగా దసరా పండగ



జగదేవపూర్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండలంలో మండలం లోని పలుగు గడ్డ గ్రామం లో దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒకరికొకరు జమ్మి పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.దసరా రోజున పాలపిట్టను దర్శించి, జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకును బంగారంలా పరస్పరం పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం ఎంతో గొప్ప సంప్రదాయంగా నిర్వహించుకున్నారు.

---

# ప్రొఫెసర్ సాయిబాబా మృతి ప్రజా ఉద్యమలకు తీరని లోటు

## - వీల్ చైర్లో ఉన్న అనేక ఉద్యమాలకు స్ఫూర్తి నింపారు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, అయన అక్టోబర్ 12నాడు రాత్రి 8.30గంటలకు మృతి చెందడం పట్ల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తుంది. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేస్తుంది. 90 శాతం అంగవైకల్యం ఉన్న పట్టుదలతో ఉన్నత చదువులు చదివి, సమాజంలో ఉన్న అసమానతలుకు వ్యతిరేకంగా ప్రజల తరుపున పోరాడినరు. దళిత, గిరిజన, ఆదివాసీ, వికలాంగుల హక్కుల కోసం జీవితాంతం పోరాటాలు చేసి అనేక మందికి ఆదర్శనంగా నిలిచారు.కేంద్ర ప్రభుత్వం అక్రమంగా 10 ఏండ్ల కాలం పాటు నాగపూర్ సెంట్రల్ జైలు నిర్భందించింది . జైలులో కనీస సౌకర్యాలు కల్పించలేదు. వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అనేక చట్టాలు ఉన్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు.నాగపూర్ సెంట్రల్ జైలు అధికారులు సాయిబాబాకు స్లిప్పర్స్, ప్లేట్, గ్లాస్ ఇవ్వడానికి నిరకరిస్తే దేశవ్యాప్తంగా స్లిప్పర్స్, ప్లేట్, గ్లాసులు సెంట్రల్ జైలు కు పంపాలని క్యాంపెయిన్ చేసి జైలు అధికారుల దుర్మార్గన్ని ఎండగట్టింది.సాయిబాబా కు జైలులో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎన్ పి ఆర్ డి దేశ వ్యాప్తంగా పోరాటాలు చేసింది. సాయిబాబాకు న్యాయం చేయాలని దేశ వ్యాప్తంగా సాంఘిబావాన్ని కూడగట్టింది. సాయిబాబా కుటుంబ సభ్యులు చేసిన అనేక పోరాటల్లో ఎన్ పి ఆర్ డి ప్రత్యక్షంగా పాల్గొని సంగిభావం ప్రకటించింది.90 శాతం అంగవైకల్యం ఉన్న ఒక్క వికలాంగుణ్ణి వేధించడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసి జైలుకు పంపింది. జైలుకు పంపిన ఏమాత్రం వెనకడుగు వేయకుండా ప్రజల కోసం నిలబడిన్నారు.జైలులో ఉన్నప్పుడు అనేక సార్లు అనారోగ్యం బారినపడిన కనీసం వైద్యం అందించలేదు. కేంద్ర ప్రభుత్వం, జైలు అధికారుల నిర్లక్ష్యం వలనే నేడు సాయిబాబా మృతిచెందినరు.సాయిబాబా మృతికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి.

---

# దుర్గ మాత శోభయాత్ర కార్యక్రమాలు



సంగారెడ్డి ,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో దుర్గ మాత శోభయాత్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దేవీ నవరాత్రి ఉత్సవంలో భాగంగా దుర్గ మత శోభయాత్ర కార్యక్రమంలో నరేన్ దేశ్ పాండే ట్రస్ట్ చేర్మెన్ బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆ తల్లి ప్రతి ఒక్క కుటుంబాలను ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా దీవించాలని ఈ సందర్భంగా ఆయన కోరారుఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలలో మహిళలు భక్తులు యువకులు, గ్రామస్తులు బీజేవైఎం నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే సంజీవరావుపేట లో త్రాగే నీళ్ళు కలుషితం

**పంచాయతి సెక్రటరీ మిషన్ భగీరథ ఏఈ డిఇలపై చర్యలు తీసుకోవాలి**
**కలుషితపు నీళ్ల వల్ల అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలి**
**గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలి**
**అస్వస్థతకు గురైన వారికి అవసరం అయితే కార్పొరేట్ వైద్యం అందించాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**




నారాయణఖేడ్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : అధికారుల నిర్లక్ష్యంతోని సంజీవరావుపేటలో త్రాగే నీళ్ళు కలుషితం నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రెటరీ మిషన్ భగీరథ ఏఈ డిఈల పై చర్యలు తీసుకోవాలని గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అస్వస్థతతో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈ అస్వస్థతకు గురైన వారిని నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్ లో సిపిఎం బృందం పరామర్శించడం జరిగింది సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి ఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి రమేష్ అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్సిరాం కలిసి పరామర్శించి అస్వస్థతకు కారణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వల్లే ప్రజలు అస్వస్థతకు గురైన అన్నారు ప్రజలకు సురక్షితమైన మంచినీటి సౌకర్యం అందించవలసిన బాధ్యత అధికారులదనే అన్నారు కానీ పంచాయతీ కార్యదర్శి మిషన్ భగీరథ ఏఈ డిఈ పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు అస్వస్థతకు గురికావాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికే బాయికాడి సాయమ్మ గొల్ల మహేష్ చనిపోయినట్టు గ్రామస్తులు తెలియజేస్తున్నారు వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు అస్వస్థతకు మెరుగైన వైద్యం అందించాలని అవసరమైతే కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

---

# ఇద్దరి మధ్య గొడవ ఒక్కరి పరిస్థితి విషమం




కంది,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి కందిమండల్ ఏర్దనూర్ కంది మండల్ ఎద్దునుర్ గ్రామంలో ఇద్దరి మధ్యన ఘర్షణ ఒకరికి తలకు బలమైన గాయం అతని పేరు ఆనంది అతని పేరు అనంతయ్య 35 సంవత్సరాలు తండ్రి పేరు లింగయ్య ఇతనిని 108 అంబులెన్స్ సిబ్బంది టెక్నీషియన్ చిరంజీవి పైలట్ సాయి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పూర్తి సమాచారం సంగారెడ్డి రురార్ పోలీసు వారిచే తెలియాల్సి ఉంది.

---

# సిద్దపూర్ నుండి సైదాపూర్ తండా వరకు అధ్వానంగా మారిన రోడ్డు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలం సిద్ధాపూర్ గ్రామం నుండి రేజింతల్ అనంతసాగర్ సైదాపూర్ తాండల వరకు ఉన్నటువంటి రోడ్డు పూర్తిగా రోడ్ అంతా ఏర్పడి వర్షం పడినప్పుడల్లా ఆ గుంతలలో వర్షం నీరు నిలవడంతో వాన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సదాశివపేట బస్టాండ్ నుంచి సిద్దాపూర్ మీదుగా అనంతసాగర్ సైదాపూర్ తండాలు ఎన్కతల మీదుగా వికారాబాద్ వరకు బస్సు సౌకర్యం కలదు. ఈ బస్సు సౌకర్యం వలన ఈ గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ తమ వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్నారు. అదేవిధంగా ఈ గ్రామాల నుండి సదాశివపేటకు విద్యార్థులు స్కూలుకు వెళ్లి కూడా చదువుకుంటున్నారు. ఈ గ్రామాల నుండి సదాశివపేట లో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల కూడా విద్యార్థులు వెళ్లి చదువుకుంటున్నారు. స్వాతంత్రం వచ్చి 73 ఏళ్లు అవుతున్నా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్డును కాంట్రాక్టర్లు నాసిరకంగా వేయడంతో ఒక సంవత్సరం లోపట ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిపోయింది. మళ్లీ రెండవసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ రోడ్డుకు ఎలాంటి నిధులు కేటాయించలేదు. స్థానికంగా చింత ప్రభాకర్ ఎమ్మెల్యేగా ఉన్నా కూడా ఒక్కసారి కూడా పట్టించుకున్న పాపాన లేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి ఈ గ్రామస్తులందరూ స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అయిన లేకుంటే ఆయనతో కాకుంటే సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యేజగ్గారెడ్డి అయినా లేదా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అయినా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యక్షంగా ఈ రోడ్లకు నిధులు కేటాయించి ఈ రోడ్లను నాణ్యపరమైన రోడ్లను వేయించాలని గ్రామస్తులు అందరూ కోరుతున్నారు.

# చరిత్ర పుటల్లో కొండాపూర్ మహానగరం

## –అప్పటి కౌండిన్య పురం ..ఇప్పటి కొండాపూర్
## - మరి ఈ కొండాపూర్ మ్యూజియం చూసొద్దామా



**కొండాపూర్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) :** ప్రదేశానికి ఒక చరిత్ర, విశేషం, స్థల పురాణమూ ఉంటుంది. చరిత్ర తెలుసుకోవడం ద్వారా మనిషి కొత్త ఉత్సాహం పొందుతారు. చారిత్రక స్థలాలు సందర్శించడం ప్రత్యేక అనుభూమితిని కలిగిస్తుంది. పురాతన వస్తువులు, స్థలాలు చారిత్రక సంఘటనలు లోలోపలి పురస్కృతులను మురిపిస్తాయి. చరిత్ర తెలుసుకోవడం అంటే మనల్ని మనం తెలుసుకోవడమే. అలాంటిదే మన రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల కేంద్రంలో పురావస్తు ప్రదర్శనశాల ఉంది. సంగారెడ్డి జిల్లా చారిత్రక స్థలాల్లో తెలుసుకోవాల్సిన ప్రాంతం కొండాపూర్. శాతవాహనుల తొలికాపు చరిత్రకు సాక్షం కొండాపూర్. దీనికి దక్షిణ తోషీలా అనే పేరు కూడా ఉంది. లభిస్తున్న చారిత్రిక ఆధారం మేరకు తొలి తెలుగు రాజు ముఖ్య పట్టణం కూడా ఇదే అని కొండాపూర్ గ్రామానికి చెందిన పెద్దలు కొందరు చెబుతుంటారు. మొగస్తనీస్ పేర్కొన్న 30 తెలుగు నగరాల్లో కొండాపూర్ ఒకటి. నలమహారాజు భార్య దమయంతి, శ్రీకృష్ణుడి



భార్య రుక్మిణీదేవిలు కూడా జన్మించిన స్థలం కూడా ఈ కౌండిన్య నగరమే కొండాపూర్ అని చెప్పుకుంటారు.

**నగర జీవనానికి కేంద్రం కొండాపూర్**

ఆనాటి నగర జీవనానికి వర్తక కేంద్రమే కొండాపూర్. రోమన్ వర్తక సంబంధాలు ఉన్నట్లు ఇక్కడ దొరికిన నాణేలు తెలుపుతున్నాయి. మట్టి వస్తువులు, గాజు వస్తువులు, వ్యవసాయ పనిముట్లు, గృహ పరికరాలు, వ్యవసాయ పరికరాలు, ఆభరణాలు, నాణేలు, పెద్దపెద్ద మట్టిగోళాలు, ఇటుకలు, పూసలు, ఇనుప వస్తువులు, గొడ్డళ్లు అప్పటి క్రీస్తు పూర్వం – 200, క్రీస్తు శకం 200ల మధ్య కాలానికి సంబంధించిన వస్తువులు అమర్చి చారిత్రక సంపదను కొండాపూర్ మ్యూజియంలో భద్రపరిచారు. క్రీస్తు శకం 1900ల సంవత్సరంలో హేన్రీ కౌజెన్స్ అనే పురావస్తు శాస్త్రవేత్త మొదటిసారి ఈ ప్రాంతాన్ని కనిపెట్టారు. నూతన శిలాయుగపు మానవుడు ఉపయోగించిన రాతి పనిముట్లు 5వేల సంవత్సరాలకు పూర్వమే ఇక్కడ జనజీవనం ఉన్నట్టు తెలిపే ఆధారాలు కొండాపూర్‌లో కొలువై ఉన్నాయి. నాలుగు దశాబ్దాల శాతవాహనుల పాలనను ప్రతిబింబించే ఆధారాలు కూడా ఇక్కడ కొలువుదీరాయి.

**కొండపై పురాతన మ్యూజియం**

మండల కేంద్రమైన కొండాపూర్‌లోని సుమారు 100 ఎకరాల ప్రాంతంలో తవ్వకాలు జరిపి ఎత్తైన కొండపై ఒక పురావస్తు కార్యాలయాన్ని నిర్మించి అందులో వివిధ రకాల వస్తువులను భద్రపరిచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మ్యూజియాన్ని ఎవరూ కూడా పట్టించుకునే



వారు లేరు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత మ్యూజియానికి అన్ని రకాల సదుపాయాలను అందించి నేడు పురావస్తుశాఖ ప్రదర్శనశాల కొండాపూర్ పేరును తెలంగాణ వ్యాప్తంగా గుర్తు చేసేలా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఎత్తైన కొండలపై పచ్చని పైరుల మధ్య మ్యూజియాన్ని అప్పటి పురావస్తుశాఖ అధికారులు అంగరంగ వైభవంగా నిర్మించారు. పెద్దని హాలు, రెండు నుంచి నాలుగు వరకు చిన్న చిన్న గదులతో తవ్వకాల్లో దొరికిన పురాతన వస్తువులను గ్లాసుల్లో జాగ్రత్తగా అమర్చారు. సుమారు 35 నుంచి 45 సంవత్సరాలకు ముందు మ్యూజియం వరకు ఆర్టీసీ బస్సు కేవలం కొండాపూర్ వరకు మాత్రమే వచ్చేదని పూర్వీకులు చెప్పేవారని కొండాపూర్ గ్రామానికి చెందిన కొందరు వృక్తులు తెలిపారు. ప్రతి శుక్రవారం మ్యూజియానికి సెలవు దినం మినహా ప్రతిరోజు పనిదినాలుగానే కొనసాగుతుంది. మ్యూజియం ముందు పచ్చని రకరకాల చెట్లతో చల్లని పైరు గాలులతో ఈ ప్రదేశాన్ని తిలకించడానికి వచ్చిన వారికి ఎంతో హాయిగా ఉంటుందని కొంతమంది పర్యాటకులు తమ అంతరంగాన్ని వెలిబుచ్చుకున్నారు. మ్యూజియంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు సీసీ కెమెరాలతో కొండాపూర్‌లో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు హైదరాబాద్‌లోని సంబంధితశాఖ కార్యాలయ ఆవరణలో ఎప్పటికప్పుడు తిలకిస్తారు. 15 సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రవేశ రుసుము ఉచితంగానే ఉంటుంది. ఆ వయస్సు నుంచి మినహాయించిన వారికి రూ.5 మాత్రమే ప్రవేశ రుసుము ఉంటుంది. ఇప్పుడు మళ్లీ మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కొండాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి మ్యూజియం పై ప్రత్యేక దృష్టి సారించి ఈ మ్యూజియాన్ని మరింత పర్యాటక కేంద్రంగా మార్చాలని కొండాపూర్ గ్రామస్తులు మరియు కొండాపూర్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలు పర్యాటకులు కోరుతున్నారు.




Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com